# విజయవాడ వార్త

## మహిళ అన్ని రంగాల్లో రాణించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల

**నందిగామ మార్చి 8, ప్రభాతవార్త:** సమసమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణ పరిధిలోని క్లాత్ మర్చంట్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కూటమి నేతలతో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. 2026 సంవత్సరానికి గివ్ టు గెయిన్ అనే నినాదాన్ని ప్రపంచవ్యాప్తంగా



చాటిచెబుతున్నారని తెలిపారు. మహిళలకు తగిన అవకాశాలు కల్పిస్తే సమాజం మొత్తం లాభపడుతుందని ఈ థీమ్స్ స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, విద్య నైపుణ్యాభివృద్ధి మరియు సమానత్వం సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళా సాధికారిత కోసం కూటమి ప్రభుత్వం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని సౌమ్య తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రూ.90,859.54 కోట్లతో మహిళా పక్షపాత బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ మహిళా సంక్షేమానికి ఉన్న కట్టుబాటుకు నిదర్శనమన్నారు. మహిళలు కేవలం సాయం కోరే స్థాయి నుంచి వ్యవస్థను నడిపించే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రూ.38,000 కోట్ల రుణసాయంతో ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తున్నామని తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090.74 కోట్ల సహాయం ఇప్పటికి అందించామన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు ప్రయాణ స్వేచ్ఛ కల్పించబడిందన్నారు.అలాగే దీపం పథకం ద్వారా 1.08 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ మహిళల జీవితాల్లో వెలుగులు నింపటమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందన్నారు. ఉపాధి అవకాశాల విషయంలో కూడా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తోందని, మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళా టీచర్లు ఎంపిక కావడం, పోలీస్ శాఖలో 993 మంది మహిళా కానిస్టేబుళ్లు నియమితులవడం నారీశక్తి ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారత కోసం జరుగుతున్న సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. కుట్టు మిషన్ల పంపిణీ , ఇటుకల తయారీవంటి రంగాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా అనేక మహిళలకు ఉపాధి మార్గాలు చూపుతున్నారని అన్నారు. మన నందిగామ నియోజకవర్గ మహిళలు రాష్ట్రస్థాయిలో తమప్రతిభను చాటుతున్నారని సౌమ్య ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డ్వాక్రా మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారాలు ప్రారంభించి రాష్ట్రస్థాయి అవార్డులు పొందడం గర్వకారణమన్నారు. అలాగే స్వచ్ఛంద కార్యక్రమం కింద రూఫ్ గార్డెన్స్‌లో ప్రతిభ చూపిన స్థానిక మహిళకు అవార్డు రావడం విశేషమన్నారు. చివరగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆకాశంలో సగం కాదు. అవకాశాల్లో సగం కావాలి అని పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులకు దీటుగా తమ ప్రతిభను వెలికితీసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఒక మహిళా ప్రజాప్రతినిధిగా మీ అభివృద్ధి కోసం ఎప్పటికీ కృషి చేస్తానని పెద్ద ఎత్తున మహిళలు హామీ ఇచ్చారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా చిన్నారులతో పలు సాంస్కృతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణమున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ ఛైర్మన్ లవరాజు స్టేట్ మిట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇంటిమాల ప్రవీణ, వివిధ శాఖల మహిళా అధికారులు, మున్సిపల్ కమీషనర్, కూటమి నేతలు మహిళలు పెద్దఎత్తున విద్యార్థినులు పాల్గొన్నారు.

## బొడ్డురాయి ప్రతిష్టకు పటిష్టమైన బందోబస్తు



**తిరువూరు, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలం అక్కపాలెం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బొడ్డురాయి ప్రతిష్ట సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా తిరువూరు పోలీస్ స్టేషన్ ఎస్సై వైవి శాతకర్ణి తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో జిల్లాలోనే వీఎంసి ప్రథమ స్థానం

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 8,ప్రభాతవార్త** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో జిల్లాలోనే వీఎంసి ప్రథమస్థానంలో ఉన్నందుకు స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డ్ డైరెక్టర్ శివప్రసాద్ ఐఎఫ్ఎస్ విజయవాడ నగరపాలక సంస్థను అభినందించారు. ఆదివారం ఉదయం నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్,



జోనల్ కమీషనర్ కె.షమ్మీ అధ్వర్యంలో పటమటలో తానే స్వయంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేశారు. ఈ సందర్భంగా స్వర్ణ గ్రామం స్వర్ణ అవార్డ్ డైరెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం తీసుకొచ్చిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ముఖ్యమైన సర్వే అని, అటువంటి సర్వేలు ప్రభుత్వం ప్రజల వద్దకు తీసుకువస్తే ప్రజలు సచివాలయం కార్యదర్శులకు సహకరించి వివరాలను అందచేయాలని,ఈ సర్వేలు కేవలం ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసమే జరుగాయని, అందువలన ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించి ఈ సర్వేలను ద్విగ్విజయం చేయాల్సిందిగా విన్నవించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాలనాయక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ పరిధిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విజయవాడ కార్పొరేషన్,మార్చి 8,ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూడు నియోజకవర్గాల్లో కూడా ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించగా సర్కిల్-1 పరిధిలో గల పున్నమి ఘాట్‌లో,సర్కిల్-2 పరిధిలో రాజీవ్‌నగర్‌లో,సర్కిల్-3 పరిధిలో ప్రజా ప్రతినిధులు,మహిళలు పాల్గొని విజయవంతం చేశారని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగర పరిధిలోని మూడు సర్కిళ్ల లోను ఉత్తమ ప్రతిభావంతులైన స్వయం సహాయక బృందాల వ్యాపారవేత్తలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించడమే కాకుండా,సిఎం చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని లైవ్‌లో వినిపించి, స్పూర్తిదాయకమైన ప్రసంగం ద్వారా వారికి స్పూర్తినిచ్చామన్నారు.మార్చి 8 మొదలుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వారోత్సవాలుగా జరుపుకుంటున్నామని,అందులో భాగంగా మహిళలకు ప్రత్యేకమైన నైపుణ్య శిక్షణలు,మహిళల నేతృత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలు,సఫాయిమిత్ర సురక్ష సేవల్లో భాగంగా మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతున్నామని తెలిపారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కాన్సర్ టీకాలు అందరూ తీసుకోవాలి : ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 8,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కాన్సర్ టీకాలను అందరూ స్త్రీలందరూ ఉచితంగా తీసుకోవాలని ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. సర్వేకల్



క్యాన్సర్ ద్వారా చాలా మంది మహిళలు అనారోగ్యం పాలవుతున్నారని మహిళందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అడిషనల్ కమీషనర్(ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్ జోనల్ కమీషనర్ కె.షమ్మీ, అధ్వర్యంలో నెల్లూరు కళ్యాణమండపం,పటమట వద్ద జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం,హ్యాపీ సండేలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళందరూ అన్ని రంగాల్లో ముందున్నారని,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని అవగాహన కల్పిస్తున్నారన్నాఉ. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత సర్వేకల్ కాన్సర్ టీకాలు అందరూ తీసుకొని భయంకరమైన క్యాన్సర్ వ్యాధి రాకుండా చూసుకోవాలన్నారు. సిఎం చంద్రబాబునాయుడు స్వయం సహాయక బృందాల కోసం రుణసదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని,మహిళల పురోగతికి తోడ్పడుతున్నారన్నారు. స్వయం సహాయక బృందాలు అక్కడ ఏర్పాటు చేసిన వారి వ్యాపార స్టాల్స్‌ను సందర్శించి వారికి స్పూర్తిని కల్గించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్వయం సహాయక బృందాలకు లింకేజ్ లోన్ల ద్వారా ఇచ్చిన మొత్తాన్ని చెక్కు రూపంలో వారికి అందచేశారు. ప్రతిభావంతులైన స్వయం సహాయక బృంద వ్యాపారస్థులకు విజయవాడ నగరపాలక సంస్థ మహిళా ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఇంఛార్జి పి.సత్యకుమారి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.సామ్రాజ్యం,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలనాయక్,సిడిఓ ఉమామహేశ్వరి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రజిగా షబీన సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఎ కొండూరు, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శ్రీ



వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మహిళా మండలి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని వైభవంగా జరిపారు. గౌరవాధ్యక్షురాలిగా దారా మాధవి అధ్యక్షురాలిగా దారా ఆదిలక్ష్మి కార్యదర్శిగా భాను కనకదీప్తి కోశాధికారిగా కొల్ల మోహిని చంద్రకళ కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. గౌరవాతిథులుగా రేవతి బలరాం, సముద్రాల కమల దారా జ్యోతి కుమారి, వనమా ఉషారాణి పాల్గొన్నారు. దారా సురేష్‌బాబు, దారా వెంకట నిర్మలరావు, దారా శ్రీనివాసరావు, ఈటివి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మహిళలను అలరించారు. విజయవాడకు చెందిన మకుట శ్రీ జువెలరీ వారు బహుమతి ప్రధానం చేశారు.

## న్యాయవాది కొల్లా జయశ్రీకి సేవామణి అవార్డు

**విజయవాడ, మార్చి 8, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీదేవి సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభకు పురస్కారం కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమావ ాహేశ్వరరావు చేతుల మీదుగా ప్రముఖ న్యాయవాది కొల్లా జయశ్రీ సేవామణి అవార్డును అందచేశారు. జయహో ట్రాఫిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యం లో ఎన్నో ట్రాఫిక్ సమస్యలు రోడ్డు సమస్యలు వేసవికాలం 60 రోజులు మజ్జిగ పంపిణీ మరియు చలికాలంలో పేదలకు




దుప్పట్ల పంపిణీ ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు మరియు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 250 పైగా అవార్డుల్ని స్వీకరించినటువంటి జయశ్రీని సన్మానించుకోవడం చాలా సంతోషదాయకమని మహిళ మణులు పేర్కొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**కంకిపాడు మార్చి8,ప్రభాతవార్త :** మహిళా సాధికారతే ప్రధానధ్యేయంగా మహిళాశక్తి ఎనలేనిదని పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్



తెలిపారు.ఆదివారం పోరంకి తెదేపా కార్యాలయంలో బోడే హేమాప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నియోజకవర్గ మహిళలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ పాల్గొని మహిళలను సన్మానించి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా గెలవడానికి మహిళలు చేసిన కృషి ఎనలేనిదని,ఈ గెలుపు మహిళలకు అంకితం చేస్తున్నానని ఆనందం వ్యక్తం చేసారు.భారతదేశ చరిత్రలో మహిళలపాత్ర ఎనలేనిదని భారతదేశ ప్రధానిగా మహిళ ఎన్నికవ్వడం,నేడు ఆర్థిక మంత్రిగా నిర్మలాసీతారామన్,అంతర్జాతీయ క్రీడల్లో పీటీఉష,సానియామీర్జా,పీవీసింధూ,సైనానెహ్వాల్, నేటి మార్గదర్శకులు అని సూచించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికివందనం, దీపంపథకం,డ్వాక్రాసంఘాల ఏర్పాటు,శ్రీశక్తి ఉచితబస్సు పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనం కలిగేలా కృషి చేస్తున్నామన్నారు.

## ఎస్ఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కంచికచర్ల మార్చి 8 ప్రభాతవార్త:** కంచికచర్ల ఎన్జీవోస్ ఆఫీసుల మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ జాహిద మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లను తెచ్చి ఎనిమిది గంటల పని విధానం కనీస వేతనం సామాజిక భద్రత మరియు సామూహిక హక్కులను పనిలో ప్రాథమిక హక్కులను హరించి వేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం వాటిని రాష్ట్ర ప్రభుత్వాలకు అమలు చేస్తుంది. మన రాష్ట్రంలో 8 గంటల పనిని 10 గంటలకు పెంచాలని మహిళలను కూడా రాత్రి పూట పని చేయించాలని అసెంబ్లీలో తీర్మానం చేశారు. రాబోయే కాలంలో మహిళల భద్రత మరింత ప్రమాదంలోకి నటబడుతుంది. కార్మికులకు కనీస వేతనం నిర్ణయానికి కొన్ని ప్రమాణాలు మహిళా రిజర్వేషన్ 1998 నుండి మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ఒడల మధ్య మగ్గింది 2024లో పార్లమెంట్లు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగ సవరణ ఆమోదించబడినప్పటికీ అది అమలు కావడంలేదు ఈ చట్టంలోని జనాభా లెక్కలు మరియు డి లిమిటేషన్ ప్రక్రియను సంబంధించిన పరిస్థితులు అలాగే మహిళలందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని మహిళా కార్మికులు కనీస వేతనం సమాన పనికి సమాన



వేతనం అమలు చేయాలని మహిళ కార్మికులందరికీ ఆరు నెలల ప్రసూతి సెలవులు సదుపాయం కల్పించాలని మహిళలు పిల్లలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల కార్యదర్శి బెజ్జం భూషణం, సీఐటీయూ నాయకులు గోపి నాయక్, అంగన్వాడి నాయకులు మహాలక్ష్మి, ఆశ నాయకులు పుల్లమ్మ, గోవిందమ్మ, స్కూల్ శానిటేషన్ నాయకులు యశోద, కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు కిట్ల పంపిణీ

**పెనమలూరు మార్చి8,ప్రభాతవార్త :** రంజాన్‌నెలలో పేదలకు సహాయం చేయడం ముఖ్యమని పేదలకు ఆహారం,ధనం,అవసరమైన వస్తువులు ఇవ్వడం రంజాన్ పండుగమాసంయొక్క



ప్రత్యేకతని దీనినే జకాత్ అంటారని వైకాపాముస్లిం మైనార్టీనాయకులు మహమ్మద్ సిద్ధిక్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం కానూరు సనత్‌నగర్‌లో సత్యమార్గం ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదముస్లింలకు రంజాన్‌తోఫాను అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారుకూడా సంతోషంగా పండుగను జరుపుకోవాలనే సదుద్దేశ్యంతో పేదవారికి చేతనైనంత సహాయం చేయాలన్నదే పండుగ సారాంశమని తెలిపారు.అనంతరం సత్యమార్గం ఛైర్మన్ నజీర్‌అహ్మద్‌ఖాన్ గారి ఆధ్వర్యంలో 16రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు మొహమ్మద్ అమీన్, ట్రస్ట్‌సభ్యులు అబ్దుల్‌హకీం, షేక్ఇమ్రాన్, మొహమ్మద్ షేక్ సాదిక్‌లు పాల్గొన్నారు.

## బొగ్గవరపు రాజును సేవ వైభవ మహారాజు అవార్డు అందజేత



**వత్సవాయి, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు రాజాకు సేవా వైభవ్ మహారాజ్ అవార్డును అందజేశారు. గతంలో నిర్వహించిన ప్రస్తుతం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలువురికి అవార్డులు ప్రకటిస్తున్న సంస్థ ..సర్ సి.వి. రామన్ అకాడమి (సేవ సాంస్కృతిక సంస్థ) రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం సికింద్రాబాద్ వారు ఈ సంవత్సరనకు గాను "సేవ వైభవ మహారాజ్" అవార్డుకు రాజాని ఎంపిక చేసి హరిహర కళాభవన్ సికింద్రాబాద్‌లో ఈ అవార్డును అందజేయడం జరిగింది. ఈ అవార్డును తనకు అందజేయటం పట్ల రుద్రాక్ష వైభవం అను ఆధ్యాత్మిక పీఠం వారికి బొగ్గవరపు రాజా తమ కృతజ్ఞతలు తెలిపారు. బొగ్గవరపు రాజా ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మండల ఆర్యవైశ్య సంఘం, జిల్లా ఆర్యవైశ్య సంఘం, పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ మరియు ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థల సభ్యులు తమ అభినందనలు తెలిపారు.

## కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**తిరువూరు, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు పట్టణం మధిర రోడ్డు ఆర్సియం చర్చిలో 10,11 వార్డుల ప్రజలకు కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెడికల్ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కేశినేని



ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని బాబు మాట్లాడుతూ కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని, ప్రతి పది రోజులకు ఒక ప్రాంతంలో మెడికల్ క్యాంపు నిర్వహించేలా ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తామని తిరువూరులో మెడికల్ క్యాంపు నిర్వహణకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్ర ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో జరుగుతున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులతో పాటుగా క్యాన్సర్, కంటి, కిడ్నీ, దంత, వినికిడి తదితర ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్గానిక్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి దుబ్బాక వెంకటేశ్వర్లు, తేల్రపోలు మోహన్‌రావు, కౌన్సిలర్లు అబ్దుల్ హుస్సేన్, జీడిమళ్ళ సత్యవతి, మూడు దుర్గారావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తాళ్ళూరి రామారావు, నడిం తిరువూరు శితిదిళీ చైర్మన్ కంచి రఘు ప్రవీణ్ (బాబీ), మాజీ ఎంపీపీ గద్దె వెంకన్న, సీనియర్ నాయకులు సంకురాత్రి జనార్దన్ రావు, యంద్రాతి కిరణ్ మోదుగు వెంకటేశ్వరరావు, దుక్కిపాటి కాశీ వరప్రసాద్, తాళ్ళూరి అనిల్, మల్లిపెద్ది సతీష్ చంద్ర, (టింకు) మాదల హరి చరణ్ (కిట్టు), పరిసే సీతారామలింగేశ్వరరావు(రామా), శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జంగాల మురళీ, శ్రీ వెంకటాచల స్వామి వారి దేవస్థానం చైర్మన్ పర్వతం శ్రీనివాసరావు, బొడ్డు శీను, దోసపాటి రవి కుమార్, లింగం గోపి, జనసేన పార్టీ నాయకులు లింగినేని సుధాకర్ (అడ్వకేట్), పసుపులేటి రవీంద్ర, రామిశెట్టి జగన్, తెలుగు మహిళలు కొలికపోగు రామకోటమ్మ, మరకాల కృష్ణ కుమారి, మట్టా ఉషారాణి, సుంకర పద్మ లత, బలుమూరి నాగపద్మ తదితరులు పాల్గొన్నారు.

## సిప్ అబాకస్‌తో మేథస్సుకు అపార జ్ఞానసంపద



**పెనమలూరు మార్చి8,ప్రభాతవార్త :** గణితశాస్త్రంలో ప్రావీణ్యత పొందిన వారు భవిష్యత్తులో ఉన్నతశిఖరాలను అధిరోహిస్తారని పెనమలూరు ఎస్ఐ ఉషారాణి తెలిపారు.ఉమెన్స్‌డే సందర్భంగా ఆదివారం కానూరు సిప్ అబాకస్ జూనియర్ విభాగంలో విజేతలైన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ మాట్లాడుతూ సిప్ అబాకస్‌తో అపారమైన జ్ఞానసంపదను పొందవచ్చని తెలిపారు. సిప్ అబాకస్ నేర్చుకోవడం మేథస్సుకు పదును పెట్టుకోవడమేనన్నారు.చేసే ప్రతి ప్రయత్నానికి నిర్దిష్టమైన ప్రణాళికను అలవర్చుకోవాలని సూచించారు.మహిళా సాధికారత గురించి వివరిస్తూ పిల్లలను పెంచే విషయంలో మహిళలదే ప్రధానపాత్ర అని వారిని పరిపూర్ణులుగా తీర్చిదిద్దడంలోనే మహిళల యొక్క నిజమైన సాధికారత పూర్తవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిప్‌అబాకస్ హెడ్ మంజుల,జమీర్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పగలు రాత్రి లేకుండా వెలుగుతున్న ఎల్ఈడి విద్యుత్తు దీపాలు

**ఎ కొండూరు, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో పగలు రాత్రి అనే తేడా లేకుండా 4 మండలాల్లోని ఆయా గ్రామం పంచాయతీల్లో ఎల్ఈడి దండగమారి వీధి దీపాలు వెలుగుతుండడం వల్ల విద్యుత్ వినియోగభారం ప్రజలపై పడుతుందని ఈ అధనపు విద్యుత్ భారాన్ని ప్రభుత్వమే భరించాలని ప్రజలు వినియోగదారులు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విసన్నపేట మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో ఉన్న ఎల్ఈడి విద్యుద్దీపాలు పగలు ఆర్పే నాధుడే లేడని దీని వల్ల ఈ పగటిపూట విద్యుత్ వినియోగ భారం గత 10ఏళ్లకు పైగా వినియోగదారులపై పడుతుండడంతో విద్యుత్ చార్జీల భారంతో కునారిల్లుతున్న వినియోగదారులకు ఈ పగటి వీధి దీపాలు దండగమారి వినియోగభారం నెత్తిపై పడుతుందని, పలుసార్లు పత్రికాముఖంగా ప్రజలు విజ్ఞప్తులు చేసినప్పటికి ఈ విషయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు గాని విద్యుత్ శాఖ అధికారులు గాని ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లప్త వైఖరి అవలంభించడాన్ని ప్రజలు వినియోగదారులు తీవ్రంగా ఆక్షేపించారు. ఇకనైనా వెనుకబడ్డ ఎస్సీ తిరువూరు నియోజకవర్గంలో పగలు రాత్రి అనే తేడా లేకుండా గత దశాబ్ద కాలం పైగా వెలుగుతున్న ఎల్ఈడి వీధి దీపాలను పగలు సరఫరా నిలిపివేసే విధంగా చర్యలు తీసుకొని విద్యుత్ భారం వినియోగదారుడిపై పడకుండా ఆదుకోవాలని తిరువూర ఎ కొండూరు విసన్నపేట గంపలగూడెం మండలాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

## -సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ఎమ్మెల్యే 'కన్నా'

**సత్తెనపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళా దినోత్సవం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను



గుర్తుచేసుకునే సందర్భం అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ,మహిళలు సమాజానికి మూలస్థంభాలు అని అనాననరు. కుటుంబాన్ని నిర్మించడంలోనే కాకుండా దేశ నిర్మాణంలో కూడా మహిళల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. ఒక మహిళ సాధికారత పొందితే ఒక కుటుంబం ముందుకు సాగుతుందని, ఒక కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి హక్కు కల్పించి ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీఅని అన్నారు.నేటి సమాజంలో మహిళలు ఇంటి నుంచి పార్లమెంట్ వరకు రాణిస్తున్నారని, ప్రభుత్వం మహిళల భద్రత, ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలను కుటుంబ పరిమితుల్లో మాత్రమే కాకుండా ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వాములుగా చూడాలనే దూరదృష్టి కలిగిన నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.డ్వాక్రా మహిళలు అభివృద్ధి చెందాలని వారి రుణ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారని, సమాజంలో అత్యంత వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలని వారికి రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరుచేయటం జరిగిందన్నారు.'తల్లికి వందనం" ద్వారా 67 లక్షల మంది తల్లులకు రూ.10 వేల కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసి ప్రతి తల్లి కళ్లలో ఆనందాన్ని నింపారని,.ఎన్నికల హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఇప్పటికే 45 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. వంటింటి భారాన్ని తగ్గించేందుకు 3 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించటం జరిగిందని, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తూ 5 వేల మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అప్‌గ్రేడన చేయటం జరిగిందన్నారు. ఇంటి కోసం కలలు కనే మహిళలకు ఇప్పటికే 3 లక్షల ఇళ్లు అందించామని, రాబోయే ఉగాదికి మరో లక్ష గృహ ప్రవేశాలు జరగబోతున్నాయని కన్నా తెలిపారు. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీకి శిక్షణకింద కుప్పంలో విద్యార్థినులకు 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించారన్నారు.కూటమి ప్రభుత్వంలో మహిళలపై నేరాలు తగ్గాయని తెలిపారు.

## ఆలయాల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు 'కన్నా', భాష్యం ప్రవీణ్

**సత్తెనపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** సత్తెనపల్లి రూరల్ మండలం లక్కరాజు గార్లపాడు గ్రామం నందు. శ్రీ పంచ పట్టాభి రామస్వామి శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారి దేవాలయాల



శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ 'కూటమి' నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజుపాలెంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**రాజుపాలెం, మార్చి 8, ప్రభాతవార్త:** రాజుపాలెం కెఎన్ఆర్ విద్యాసంస్థల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిజడ్పీ ట్రైబల్ స్కూల్ గణిత



ఉపాధ్యాయురాలు యర్రం భారతి మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి మరియు దేశ అభివృద్ధికి కూడా గొప్ప పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తల్లి, గురువు, నాయకురాలు, స్నేహితురాలు వంటి అనేక పాత్రల్లో మహిళలు సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. బయాలజీ ఉపాధ్యాయురాలు బి. జ్యోతి మాట్లాడుతూ చట్టసభల్లో 33 శాతం మహిలా బిల్లు త్వరగా ఆమోదం పొంది మహిళా ప్రాధాన్యత పెరిగి దేశ ప్రగతిలో మహిళల స్థానం పెరగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్ రావు మాట్లాడుతూ మహిళల శక్తి, పట్టుదల, సహనం మనందరికీ ప్రేరణ. ప్రతి మహిళకు సమాన అవకాశాలు, గౌరవం మరియు భద్రత కల్పించడం మనందరి బాధ్యత అని న్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

యడ్లపాడు, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని తిమ్మాపురం, కొత్తపాలెం కాలనీలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు (గివ్ టు గేన్ ) ఇది లింగ సమానత్వము, మహిళ సాధికారత, న్యాయకత్వము, మరియు ఆవిష్కరణము ప్రోత్సహించటంపై దృష్టి పెడుతుందని తెలిపారు. సమాజంలో మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విజయాలను గుర్తించడం దీని ముఖ్య ఉద్దేశమని, సమయం మద్దతు మరియు వనరులను అందించడం, అంశాలపై తిమ్మాపురం కొత్తపాలెం కాలనీ మహిళలకు అవగాహన కల్పించారు. ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ వారు నిర్వహించారు. మహిళలను చైతన్యపరిచి అన్ని రంగాలలోనూ ప్రోత్సాహకరంగా పిల్లలు ఆడ మగ



విభేదాలు లేకుండా సమానత్వం కలిగి ఉండాలని అవగాహన కల్పించడం అయినది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతులు, బిస్కెట్లు,పండ్లు, నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ వారు ఇచ్చినారు. ఈ యొక్క కార్యక్రమంలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షుడు వై. ప్రసాదరావు, తిమ్మాపురం కొత్తపాలెం కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రుణముత్తేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాసు

**గురజాల, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని జనార్ధనపురంలో వేంచేసియున్న అరుణాంబిక సమేత రుణముత్తేశ్వర నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో ఆదివారం గురజల నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి మురళీధరరెడ్డి, మాచర్ల నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేత

**మాచర్ల, మార్చి 8, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ, భారతీయ వరి పరిశోధన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వీవీఎన్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేశారు. ఈ




కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. షెడ్యూల్ తెగల ఉప ప్రణాలిక పథకం కింద వ్యవసాయ పరికరాలు ఎస్టీ రైతులకు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు, మాచర్ల సబ్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు వి.జగదీశ్వరరెడ్డి, భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డా॥ ఎంబీబీ ప్రసాద్‌బాబు, డా॥ ఎం.ఎస్.అనంత, డా॥ వై.శ్రీధర్, మాచర్ల నియోజకవర్గంలోని అయిదు మండలాల వ్యవసాయ అధికారులు డి.పాపకుమారి, టి.బాలాజీ గంగాధర్, వై.అమీర్‌రెడ్డి, కె.లక్ష్మారెడ్డి, పి.నరసింహారావు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## డివిజన్ కార్యాలయంలో మహిళాదినోత్సవ వేడుకలు

**మాచర్ల, మార్చి 8 ప్రభాతవార్త:** మహిళా దినోత్సవం సందర్భంగా మాచర్ల డివిజన్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ముఖ్యఅతిథిగా పల్నాడు జిలాన్ల సూపరింటెండెంట్ ఇంజినీరు ప్రత్తిపాటి విజయకుమార్ పాల్గొని ప్రసంగించారు. మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు నూతలపాటి సింగయ్య, రామయ్య, చంద్రశేఖర్, సీహెచ్ కోటేశ్వరరావు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## వనితా శక్తితో ఎన్నో అద్భుతాలు

విజయపురిసౌత్, మార్చి 8 ప్రభాతవార్త: మహిళలు ప్రతి విషయంలో మగవాళ్లతో పోటీపడి అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. క్రీడాకారులుగా, డాక్టర్లుగా, ఇంజినీర్లుగా మహిళలు అన్నిరంగాల్లో దూసుకెళ్తున్నారు. వ్యవసాయంలో మగవాళ్లకు ధీటుగా రాణిస్తూ ఉత్తమ మహిళా రైతు



గ్రహీతగా ఎంపికై ఆదర్శంగా నిలిచింది విజయపురిసౌత్‌కు చెందిన తోకల లత. మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విశ్వసాహితీ కళావేదిక విజయవాడ బాలోత్సభవన్‌లో నిర్వహించిన శక్తి-2026 కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కొల్లి రమావతి, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, గజల్ శ్రీనివాస్, నగర మేయర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఇంతియాజ్ అహ్మద్, జీవీ పూర్ణచంద్, గోళ్ల నారాయణరావు, కలిమిశ్రీ, తెళ్ల అరుణ, రాధా కుసుమ, మాణిక్యాలరావు, మురళీ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విప్లవంలో చంద్రబాబుది చెరగని ముద్ర: ఎమ్మెల్యే జూలకంటి

**విజయపురిసౌత్, మార్చి 8 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావడంలో చంద్రబాబుది చెరగని ముద్ర అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. ఆదివారంర మండల పరిధిలోని అలుగురాజుపల్లి న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. సీఎం చంద్రబాబు ఆనాడు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క



సంతకంతో ఉమ్మడి ఏపీలో 250 ఇంజినీరింగ్ కళాశాలలు నెలకొల్పబడ్డాయన్నారు. తద్వారా తెలుగు రాష్ట్రాల యువత టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను అందిపుచ్చుకున్నారన్నారు. ఆ ఘనత దార్శనికులు సీఎం చంద్రబాబుకే దక్కుతోందన్నారు. అలానే యువత పట్టుదలతో చదివితే విజయాలు సొంతమవుతాయన్నారు. కృషి, సమయపాలన, పట్టుదలతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కోయ సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు, ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల వ్యవస్థాపకులు రాజ్ శ్యామల, సుబ్బరాజు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు బాసటగా సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మార్చి 8, ప్రభాతవార్త :** పేదలకు బాసటగా సీఎం సహాయనిధి నిలుస్తోందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం సీఎం సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించి మాట్లాడారు.




అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకునేందుకు ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎం సహాయనిధి సంజీవని వంటిదన్నారు. పేదల పాలిట ఆపన్నహస్తంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా 110 మంది లబ్ధిదారులకు రూ.1,13,96,502ల విలువైన చెక్కులను అందించారు. ఇప్పటి వరకు 723 మంది లబ్ధిదారులకు రూ.7,01,42,198ల విలువైన సీఎం రిలీఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి: ఎమ్మెల్యే యరపతినేని**

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. పట్టణంలోని ఎన్టీఆర్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఫర్ ఆల్ ఉమెన్ అండ్ చైల్డ్ రైట్, ఈక్వాలిటి అండ్ ఎంపవర్మెంట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మహిళా సాధికారిత కొరకు కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని విధాలా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా 315 గ్రూపులకు రూ.12.13 కోట్ల స్త్రీ నిధి రుణాలను అందించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివిధ హోదాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ పరిశీలకుడు కల్లం రాజశేఖరరెడ్డి, డీఎల్‌డీవో గ్రబూనాయక్, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో ఆ ప్రాంతం వర్ధిల్లుతుందని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి




పుల్లారావు అన్నారు. పట్టణములోని రోటరీ హాల్ నందు ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర ప్రధానమైనదని దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మరో అతిథి విజ్ఞాన్ విద్య సంస్థల వైస్ ఛైర్మన్ లావు రాణి రుద్రమదేవి మాట్లాడుతూ విద్య,వైద్య ,అంతరిక్ష పరిశోధనా రంగాలలోనే కాక రాజకీయాలలో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. మహిళలకు చట్ట సభలలో 33 శాతం వాటా ఉండాలనే తన కోరిక నెరవేరబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందని డాక్టర్ జయమ్మ అన్నారు. అనంతరం రెండు లక్షల రూపాయల విలువ చేసే విద్యార్థినులకు సైకిల్స్,స్కాలర్ షిప్స్, మహిళలకు కుట్టు మిషన్లను ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఒయాసిస్ సెక్రటరీ కరణం విజయలక్ష్మి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, సంస్థ సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు.

## షేక్ యాసిన్ నివాసంలో పీష్వాలు, మోజీలకు నూతన వస్త్రాల పంపిణీ : హాజరైన ఎంపి,ఎమ్మెల్యే

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** రంజాన్ మాసం సందర్భంగా షేక్ యాసిన్ తన ఇంట్లో పీష్వాలు మరియు మోజీలకు నూతన వస్త్రాలను





పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రఫానీ ,మార్కెట్ యార్డు చైర్మన్ కరిముల్లా ,నెల్లూరి సదాశివ రావు ,గిది ప్రసాద్ బాబు,తదితరులు గొట్టిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజా చైతన్య భారతి' ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సత్తెనపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** సత్తెనపల్లిలోని ఎల్ఐసి కాంప్లెక్స్ నందు ప్రజా చైతన్య భారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ భీమినేని వందనాదేవి మరియు మహిళా నాయకురాలు, తోట అంబికలను అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా సంస్థ అధ్యక్షుడు దోపగుంట్ల జానకి రామయ్య వ్యవహరించారు . ముఖ్య అతిథులుగా ముప్పాళ్ళ




ఎంపీపీ కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, దివ్య శ్రీనివాసరావు, పోతుగంటి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ వైస్ చైర్మన్ పిల్లుట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కలపాల ప్రేమ్ కుమార్, ట్రెజరర్ డి మల్లేశ్వరావు, కె నాసరయ్య, చేపూరి వెంకటేశ్వర్లు సురే సుబ్బారావు, బ్రహ్మం పాండురంగారావు, పొత్తూరు రామకోటయ్య, రమేష్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్‌చే నాలుగో వార్డ్ లోని ఆర్పీలు లలిత సుభాషిని, కాకర్ల సుభాషిని, స్వప్నలతలను సత్కరించారు.ముఖ్య అతిధిగా మునగాల సీతారామయ్య పాల్గొన్నారు .

## 'సానికొమ్ము' వివాహ వేడుకల్లో పాల్గొన్న వైకాపా సమన్వయకర్త డాక్టర్ 'గజ్జల'

**రాజుపాలెం, మార్చి 8, ప్రభాతవార్త:** రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ సానికొమ్ము వెంకటసుబ్బమ్మ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు దశరథ రామ కోటి రెడ్డి వివాహ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజుపాలెం మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు ,జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి ,నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ,రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు బండి కోటి నాగిరెడ్డి,సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు , పత్తిపాటి కోటేశ్వరావు ,వీరరగవయ్య , బత్తుల సాంబశివరావు ,కొర్రకుటి గురవయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్‌దయాల్ ప్రశిక్షణ తరగతులు

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గంలో దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ



తరగతులకు హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొననున్న నాయకులుకు మరియు కార్యకర్తలకు పార్టీ బలోపేతంపై సూచనలు చేశారు.

## నాదెండ్లలో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాదెండ్ల, మార్చి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రం నాదెండ్లలో రైతులకు మరో సౌకర్యం ఆదివారం అందుబాటులో వచ్చింది. స్థానిక పాత సొసైటీ భవనంలో మార్కుఫెడ్ నాబార్డు శాఖల ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని నాదెండ్ల సొసైటీ గింజలను వేరు చేయాలని కోరారు. పంట సస్యరక్షణ, నిల్వ చేయుటలో అధికారుల సూచనలను రైతులు పాటించాల న్నారు. కొనుగోలు కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారి ద్వారా రైతులు తమ సందేహాలను నివృత్తి



అధ్యక్షులు నల్లమోతు హరిబాబు ఆదివారం ఉదయం ప్రారంభించారు. నాదెండ్ల, గణపవరం, సాతులూరు, ఇర్లపాడు గ్రామాలలో శనగ పండించే రైతులకు ఈ కేంద్రం ఉపయుక్తంగా ఉంటుందని హరిబాబు పేర్కొన్నారు. సదరు నాలుగు గ్రామాలకు చెందిన రైతులు తమ శనగ పంటను ఈ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చుని ఆయన వివరించారు. ప్రస్తుతం శనగ పంటకు ప్రభుత్వం రూ. 5875/ లను మద్దతు ధరగా అందిస్తుంద న్నారు. కొనుగోలు కేంద్రంలో తమ పంటను విక్రయించదలచిన రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, తేమ శాతం 14 శాతం ఉండేలా జాగ్రతలు వహించాలని తెలిపారు. శనగలలో ఇతర పంట గింజలు, వ్యర్థ పదార్థాలు లేకుండా చూడాలన్నారు. పురుగు పట్టి తాలుగా మారిన చేసుకోవాల న్నారు. అనంతరం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు తైవాన్ స్ప్రేయర్లను హరిబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత, ఏఈవో శ్రీనివాసరావు, నాదెండ్ల గ్రామ సర్పంచి మొగిలి నాగలక్ష్మి, సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు లక్ష్మి రెడ్డి, ఆంజనేయులు, రైతు విభాగం అధ్యక్షులు యనమదల సూర్య నారాయణ, నీటి సంఘం అధ్యక్షులు ఆరె రామారావు, సీనియర్ నాయకులు వేములపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరి పూర్ణయ్య, చాగంటి అమరయ్య, మొగిలి సాంబయ్య, చేకూరి నారాయణ స్వామి, నల్లమోతు వెంకట నారాయణ, వేములపల్లి శరత్, కక్కెర అనిల్, గ్రామ వ్యవసాయ సహాయకులు శివారెడ్డి, నాయక్, రైతులు పాల్గొన్నారు.

## నన్నపనేని శ్రీనివాసరావుకు 'ప్రత్తిపాటి' పరామర్శ

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** జిల్లా తెలుగుయువత నాయకుడు నన్నపనేని తరీష్ తండ్రి గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు



నన్నపనేని శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గణపవరం గ్రామంలో ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన్ని పరామర్శించారు.

## రంజాన్ సందర్భంగా మొహమ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసరాల పంపిణీ

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సందర్భంగా లక్కీ రోడ్ లైన్స్ అధినేత మొహమ్మద్ యూసుఫ్ ఇంటివద్ద 500 మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులు మరియు నగదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూసఫ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు మొహమ్మద్ కరీమా, డాక్టర్ అబ్దుల్ బాసీత్, షేక్ నజీర్ అహమ్మద్, రహీమ్ , బాను, అమ్ము , విజ్ఞాన్ విద్య సంస్థల వైస్ చైర్మన్ రుద్రమదేవి, ఒయాసిస్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ళ జయమ్మ, కరణం విజయ, సాదినేని పద్మ పుష్పాల రమాదేవి , సనా సభ్యులు , సిబ్బంది ముజీబ్, ఆనందరావు షరీఫ్, ఉస్మాన్ మొహిద్దీన్ సుభాని బాబావాలి, ఇతర ముస్లిమ్ పెద్దలు పాల్గొన్నారు



## మహిళల అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారు : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట టౌన్,మార్చి 8 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంధువులు,తోబుట్టువుల మధ్య



మహిళా దినోత్సవ వేడుకలు ఆప్యాయ వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళల అభివృద్ధి,స్వావలంబన కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అత్యధికంగా దేశంలో మన రాష్ట్రం అమలు చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మహిళలను సత్కరించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలియజేశారు.

## నందిగామలో పి4 కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**సత్తెనపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ గ్రామంలో పి4 కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ కోలా ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు మరియు మందులు అందించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డీఓ (సిఎస్ఓ) శ్రీరాములు సందర్శించి, వైద్య శిబిరం నిర్వహణను పరిశీలించి గ్రామ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని యంగ్ ప్రొఫెషనల్ సాయి కిరణ్ పి మరియు వారి బృందం (సివిఎపి యూనిట్) సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు చేరవేయాలనే ఉద్దేశ్యంతో ఈ వైద్య శిబిరం ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది.



## పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దటమే సిఎం చంద్రబాబు లక్ష్యం : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** నందిగామ గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం ప్రారంభించారు. మన్నవ మోహన కృష్ణ తదితరులుపాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ, మైన విషయం అన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు మరియు మందులు అందించడం ఎంతో గొప్ప సేవ. అంతేకాకుండా భవిష్యత్తులో ప్రవీణ్ హాస్పిటల్‌కు వెళ్లే రోగులకు జీరో ఓపీ సౌకర్యం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు ప్రభుత్వం ప్రారంభించిన పి4 కార్యక్రమం ఎంతో ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. సమాజంలోని సామర్థ్యవంతులు ముందుకు వచ్చి పేద కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నేడు నందిగామ గ్రామంలో పి4 కార్యక్రమం కింద నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి డాక్టర్ కోలా ప్రవీణ్, పలకలూరు లోని ప్రవీణ్ హాస్పిటల్ ద్వారా నందిగామ గ్రామంలోని 25 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం అభినందనీయ మరియు ల్యాబ్ పరీక్షలు, మందులపై 40 నుండి 50 శాతం వరకు తగ్గింపు ఇవ్వడం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. . ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఒక మంచి మార్పును తీసుకువస్తాయన్నారు. పి4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలు అభివృద్ధి చెందడానికి మంచి అవకాశాలు ఏర్పడుతున్నా యని, ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ కోలా ప్రవీణ్,. మరియు ప్రవీణ్ హాస్పిటల్ వైద్య బృందానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా నని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట,మార్చి 8, ప్రభాతవార్త :** మహిళా ఆరోగ్యం, అభ్యుదయం రెండు ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా కేంద్రంలో డి.ఆర్.డి.ఏ సారధ్యంలో వేడుకలు నిర్వహించారు.పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఆవరణలో ఘనంగా ఏర్పాట్లు జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వం అనేక సదుపాయాలు మహిళల ఆర్థిక పురోగతి కోసం ఏర్పాటు చేసిన తరుణంలో ప్రతి ఒక్క మహిళ ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలని ఆర్థికంగా స్థిరపడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్నదని వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు కూడా చదువు నేర్చుకోవాలని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ డిజిటల్ ద్వారా జరిగే అంశాలను తెలుసు కోవాలి అంటే తప్పని సరిగా చదువు ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల ద్వారా



మహిళలు ఆర్థిక పురోగతి గురించి తెలియజేస్తూ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి ఆటోలను జిల్లా కలెక్టర్ మరియు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ కృత్రిక శుక్లా స్టాల్స్ సందర్శించారు. జిల్లా పోలీస్ అధికారి బి. కృష్ణారావు, జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 3,000 మంది మహిళలు స్వయం సహాయక సంఘం సంఘాల గ్రూపులు జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్నారు. ఈ రోజున కొంతమంది మాత్రమే ఆర్థిక పురోగతి గురించి తెలిపారని, రాబోయే మహిళా దినోత్సవం సమయానికి వందలాదిమంది ఆర్థిక పురోగతి సాధించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర శాసనసభ విప్ జీవి ఆంజనేయులు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్‌విప్ జీ.వీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నేడు

**వినుకొండ,మార్చి8,ప్రభాతవార్త:** నేడు పట్టణంలోని ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యాలయవర్గాలు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఈతకు వెళ్లి బీటెక్ విద్యార్థి మృతి

**నరసరావుపేట క్రైమ్, మార్చి 8 ప్రభాతవార్త :** నరసరావుపేట రూరల్ పరిధిలో ఇంజనీరింగ్ విద్యార్థి ఒకరు ఆదివారం కనుమూశారు. ఎన్ ఎస్ పి కాలువలో ఈతకు వెళ్లి బీటెక్ విద్యార్థి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు ఏం.రెడ్డి కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్(సీఎస్ సీ ) చదువుతున్న మల్లెల అజయ్ కుమార్ గా గుర్తించారు. 19 సంవత్సరాలు వయసు ఉన్న అజయ్ ఈతకు వెళ్లడం జరిగిందని తెలిపారు.సుమారు సాయంత్రం 4 గంటల సమయం లో ఈ సంఘటన చోటు చేసుకుంది. కెనాల్లో నీటి ప్రవాహానికి ఈత వేయలేక అజయ్ కుమార్ మునిగిపోయాడు. ఊపిరాడకపోవడంతో మృతి చెందాడు.కాగా మృతుని స్వగ్రామం కాట్రగడ్డ గ్రామం ప్రకాశం జిల్లా గా గుర్తించారు.కేసు నమోదు చేసి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

**రొంపిచర్ల,మార్చి 8, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు నరసరావుపేట డివిజన్ కార్య నిర్వాహణ అధికారి చేజర్ల రాంబోట్లు తెలియజేశారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి మంగళవారం ఈ కార్యక్రమాన్ని ఉదయం 10:30 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహిస్తామన్నారు. జొన్నలగడ్డ రోడ్డు లోని సాయిబాబా గుడి పక్కన ఉన్న విద్యుత్ భవన్లో వినియోగదారుల అదాలత్ జరుగుతుందన్నారు. వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. సాంకేతిక సభ్యులు డి కృష్ణ నాయక్,ఆర్థిక సభ్యులు కే కృష్ణ,జిల్లా పరివేక్షిక అధికారి డా. పి విజయ్ కుమార్,స్వతంత్ర సభ్యులు ఏ. సునీత అవగాహన సదస్సులో పాల్గొంటారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కార్యనిర్వహణ అధికారి రాంబోట్లు తెలియజేశారు.



## కిడ్నీ బాధితునికి అండగా నిలిచిన 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** పట్టణంలోని 6 వార్డు (ఎన్టీఆర్ కాలనీ)కి చెందిన కిడ్నీ బాధితుడు గుంటూరు సాయి అనారోగ్య సమస్యను అతని తల్లి, ఇతర కుటుంబసభ్యులు తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే ప్రభుత్వాన్ని సంప్రదించి, సీఎంవో కార్యాలయ సిబ్బందితో మాట్లాడటం జరిగిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బాధితుడి ఆరోగ్య సంరక్షణకోసం, నాణ్యమైన వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.9 లక్షల ఎల్. వో.సీని ప్రత్తిపాటి శనివారం సాయి తల్లి శ్రీమతి గుంటూరు రమాదేవికి అందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, చిన్న వయసులోనే సాయి రెండు కిడ్నీలు దెబ్బతిని, మంచానికే పరిమితం కావడం బాధాకరమన్నారు. బాధితుడికి తండ్రి లేరని, తల్లి రెక్కల కష్టమే ఆ కుటుంబానికి ఆధారమని, ఈ పరిస్థితుల్లో వారికి అండగా నిలుస్తామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. అలానే పురుషోత్తమపట్నం కు చెందిన కాటేరు లక్ష్మికి 2లక్షల రూపాయల ఎల్.వో.సి. నీ అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సివిల్ జడ్జి స్వాతి

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఐ.




స్వాతి పిలుపునిచ్చారు. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో జడ్జి స్వాతి మాట్లాడుతూ, గతంలో మహిళల పట్ల సమాజంలో వివక్ష ఉండేదని గుర్తు చేశారు. ఒకప్పుడు ఆడపిల్ల పుట్టిందని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడే దుస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. నేటి సమాజంలో ఆడపిల్లలు తమ ప్రతిభతో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో పురుషుల కంటే మహిళలే అన్ని రంగాల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తారని జడ్జి స్వాతి ధీమా వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధికి దోహదపడే గొప్ప కార్యక్రమాల్లో మహిళలు క్రియాశీలక పాత్ర పోషిస్తారని ఆమె సూచించారు. మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

## ధైర్యానికి మారుపేరు.. ఆపన్న హస్తం 'అభయ' కుమారి ప్రత్తిపాటి వెంకట కుమారి

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** ఆమె నడకలో నిశ్చయం... ఆమె మాటలో నిజాయితీ. ఇచ్చిన మాట తప్పని నైజం, వెనకడుగు వేయని ధైర్యం ఆమె సొంతం. రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ, ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటూ ప్రత్తిపాటి వెంకట కుమారి నేడు నియోజకవర్గంలో మహిళా నాయకత్వానికి ఒక దిక్సూచిగా నిలుస్తున్నారు. మడమ తిప్పని పోరాట పటి మసాధారణంగా రాజకీయాల్లో ఒడిదుడుకులు సహజం, కానీ వెంకట కుమారి ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారు. "మాట ఇచ్చారంటే అది నెరవేరాల్సిందే" అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. ఎవరైనా ఆపదలో ఉండి ఆమె దరిచేరితే, వారు ఏ వర్గానికి చెందిన వారైనా సరే, అభయమిచ్చి ఆదుకోవడంలో ఆమె ముందుంటారు. మహిళా లోకానికి స్ఫూర్తిప్రదా తకేవలం నాయకురాలిగానే కాకుండా, నియోజకవర్గంలోని మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ఆమె కృషి అమోఘం. ఇంట్లో ఉండే మహిళలు సైతం సామాజిక బాధ్యతల్లో పాలు పంచుకునేలా ఆమె ప్రోత్సహిస్తున్నారు. మహిళలకు ఏ సమస్య వచ్చినా ఖినేనున్నానంటూఖి భరోసా ఇస్తూ, వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నారు.



**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు .మహిళలే సమాజానికి మూలస్తంభాలు: పత్తిపాటి వెంకట కుమారి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పత్తిపాటి వెంకట కుమారి నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా మహిళా లోకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, ప్రతి రంగంలోనూ తమ సత్తా చాటాలి. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది. కష్టాల్లో ఉన్న ప్రతి సోదరికి తోడుగా ఉండటమే నా లక్ష్యం. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు. వెంకట కుమారి వంటి నాయకురాళ్ళు ఉన్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళాభివృద్ధి దేశ ప్రగతికి మూల స్తంభం

### ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,మార్చి8,ప్రభాతవార్త:** ఓర్పుకు,సహనానికి, త్యాగానికి, సేవకు ప్రతిరూపం మహిళలని,మహిళాభివృద్ధి దేశ ప్రగతికి మూల స్తంభమని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డు వై కన్వక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ లీలావతిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవి






మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థకు,సృష్టికి మూలం మహిళలని, సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించేది మహిళలేనని కొనియాడారు. తాను ఇంతటి స్థాయికి ఎదిగి విజయాలు సాధించడానికి కారణం నా తల్లి అని,నా కుటుంబ యోగ క్షేమాలు, బాధితులను సమర్థవంతంగా నిర్వహించడం వలనే విజయాలు సాధించగలిగానని,కుటుంబ వ్యవస్థకు మూలం మహిళలని తెలిపారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్ద పేట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దేశ మహిళ లోకానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆమె జీవితంలో ఎన్నో కష్టాలు, నష్టాలు, అవమానాలు చవిచూసి దేశ రాష్ట్రపతిగా ఎన్నో విజయాలు సాధించి దేశ నారీమణులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర హోం మంత్రి, గిరిజన సంక్షేమ శాఖమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పదవులను సీఎం చంద్రబాబు మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జాయింట్ కలెక్టర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అనేక సేవలందిస్తున్నారని వివరించారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించింది అన్న ఎన్టీ రామారావు అని,ఎన్టీఆర్ స్ఫూర్తితో మహిళల ఆర్థిక అభివృద్ధికి డ్వాక్రా సంఘాలను తీసుకువచ్చింది సీఎం చంద్రబాబునాయుడు అని చెప్పారు. ఆర్థిక ప్రగతి వెసులుబాటుకు కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు,ప్రతి పేద బిడ్డ చదువుకోవాలని తల్లికి వందనం ఇస్తూ మహిళా అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అలాగే మహిళా రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారని పేర్కొన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా విద్యలో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత విద్యను అభ్యసించే వారికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. చీఫ్‌విప్ జీవీ సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ విజయాలు సాధిస్తున్నారన్నారు. ఒకప్పుడు వంటింటికి పరిమితమైన మహిళ నేడు ఐఏఎస్,ఐపీఎస్,డాక్టర్,ఇంజనీర్‌లతో పాటు అంతరిక్షంలో ప్రవేశించే స్థాయికి మహిళలు రాణించడం మనకెంతో గర్వకారణమన్నారు. కుటుంబ వ్యవస్థలో పిల్లలను బాల్య దశ నుండి ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడంలో మహిళల సేవలు ఎనలేనివన్నారు. మహిళలు ఏ స్థాయిలో ఉన్న మన సంస్కృతి,సాంప్రదాయాలు,విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,కమీషనర్ శివరాంప్రసాద్,అధికారులు,నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ కందిమళ్ల జయమ్మకు ఘనసత్కారం

**చిలకలూరిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం వాసవి ఫౌండేషన్ సొసైటీ చిలకలూరిపేట తరపున అర్ధ శతాబ్దానికి పైగా చిలకలూరిపేట పట్టణం తదితర గ్రామాల ప్రజలకు వైద్య రంగంలో సేవలు అందిస్తూ, రాజకీయాలలో చురుకుగా పాల్గొంటూ



ఒయాసిస్ సేవా సంస్థ స్థాపించి 19 సంవత్సరాల పైగా చిలకలూరిపేట మండలంలోని ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తున్న తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కందిమళ్ళ జయమ్మను పండరీపురం 5వ లైన్ లోని రీరి హాస్పిటల్ నందు పూలమాలలు మెమొంటోలతో ఘనంగా సత్కరించటం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ వాసవి ఫౌండేషన్ సొసైటీ వారు ఇంకా మంచి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని మరియు వివిధ రంగాలలో సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న మహిళలను ప్రోత్సహిస్తూ సమాజ శ్రేయసుకు కృషి చేయాలని ఆశీస్సులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెర్మటాలజిస్ట్ డాక్టర్ లి. నాగపద్మ లీ.దీ. దీజులి గుంటూరు, వాసవి ఫౌండేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అయితా వెంకట ప్రసాద్, కార్యదర్శి కొత్తమాసు పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శి ఆత్మకూరి హైమారావు, సభ్యులు అన్నా కోటేశ్వరరావు, చేబ్రోలు చంద్రశేఖరరావు, కొత్తమాసు జగన్మోహనరావు, ఓబులశెట్టి మల్లికార్జునరావు, పొట్టి సుబ్బారావు పట్టణ ప్రజలు మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాటాన్లడారు. మహిళలను శక్తిమంతులుగా మార్చడానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో మొదటిసారిగా సఖి వన్‌స్టాఫ్ సెంటర్‌ను మాచర్లలో ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విజయవంతంగా ముందుకు సాగుతున్న మహిళలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, కమిషనర్ వేణుబాబు, ఎంపీడీఓ ఫణికుమార్ నాయక్, మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్, సీడీపీఓ కృష్ణవేణి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్యశిబిరం

**మాచర్ల, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, జనరల్ చెకప్ మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ సారథ్యంలో వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే టీకా గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. క్యాంప్ చైర్మన్ పంతంగి అనిల్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు గుర్రం రాజశేఖరరెడ్డి, కార్యదర్శి ఎం.వెంకటపుల్లారావు, కోశాధికారి షేక్ మహ్మద్ హనీఫ్, సభ్యులు పాల్గొన్నారు.



# వ్యాయామం,మిత ఆహారంతో మధుమేహం నియంత్రణ

పెనమలూరు మార్చి8,ప్రభాతవార్త : మధుమేహ నియంత్రణ కేవలం మందులవలన సాధ్యపడదని మనం తీసుకునే ఆహార నియమాలను బట్టి షుగరు వ్యాధిని అదుపుచేయవచ్చని ప్రముఖవైద్యులు డాక్టర్ మురళీకృష్ణ గంగూరి తెలిపారు.వి.ఆర్.సిద్దార్థ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దార్థ యూనివర్సిటీలో మధుమేహం హార్మోను సమస్యలపై అవగాహనసదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం ఉన్నవారు తప్పక ప్రతిదినం శరీరానికి వ్యాయామం తప్పనిసరిగా అలవాటు చేయాలని సూచించారు.షుగరు పరీక్షల అనంతరం వైద్యుల సలహాల సూచనల మేరకు తమ ఆహారపు అలవాట్లను,రోజువారీ దినచర్యను డిజైన్ చేసుకోవాలని తెలిపారు.షుగరువ్యాధిని అశ్రద్ధ చేసినట్లయితే కంటిమీద,గుండె మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని హెచ్చరించారు.అనంతరం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చి వారి సందేహాలను నివృత్తి చేసారు. వాకర్స్ కమిటీ వైద్యులు మురళీకృష్ణను ఘనంగా సత్కరించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్లబ్ మెంబరు మణిని సన్మానించి స్త్రీ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో సిద్దార్థ వాకర్స్ కమిటీ అధ్యక్షులు యార్లగడ్డ రూప్‌కుమార్, సెక్రటరీ ఆనం వెంకటేశ్వరరావు,ట్రెజరర్ మానుకొండ వెంకటేశ్వరరావు,సభ్యులు పాల్గొన్నారు.



# ఉత్తమ మహిళలకు సత్కారం

**భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భట్టిప్రోలులోని శ్రీ వాసవి కుబేర వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభావంతులైన మహిళలను ఘనంగా సత్కరించారు.తూనుగుంట్ల చాముండేశ్వరి, తూనుగుంట్ల నాగమణిలను శాలువాలతో పూలమాలలతో సన్మానించారు.వీరి సేవలను కొని యాడారు.ఈ కార్యక్రమంలో వాసవి కుబేర వనిత క్లబ్ అధ్యక్షురాలు పెనుగొండ నాగరాజకుమారి,కార్యదర్శి సిరం పద్మావతి,కోశాధికారి సిరం మాధురి దేవి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలను దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చు : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 8,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం దగ్గర లోనపి కార్పొరేషన్ కార్యాలయాల్లో సంప్రదించవచ్చని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని,అధికారులందరూ జోనల్ కార్యాలయంతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



# వైభవంగా శ్రీ సీతారామస్వామి కుంభాభిషేకం

**బాపట్ల:మార్చి8. ప్రభాతవార్త:** బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి వారి దేవాలయ మహాకుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ శుభ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి ఘనస్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదమంత్రాలతో ఆశీర్వచనం గావించారు.ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలిపూజల అనంతరం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ సీతారామచంద్రుల వారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామస్తులందరూ ఏకతాటిపై నిలిచి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. కుంభాభిషేక మహోత్సవంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జనసేనటిడిపి కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కుక్కలు, కోతులు,దోమల బెడద నుండి కాపాడండి మహాప్రభో

**ఎ కొండూరు, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు స్వర్ణ పంచాయతీ గ్రామంలో పారిశుధ్యం చర్యలు లోపించడంతో ప్రజలు దుర్గంధం వెదజల్లుతున్న మురుగునీటి కాల్వల మధ్య జీవనం కొనసాగిస్తున్నారు. ఈ గ్రామ పంచాయతీని స్వర్ణ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చిన నిధుల లేమితో పారిశుధ్య చర్యలు కునారించడంతో ఒక పక్క దుర్గంధం మరో పక్క రాత్రిపూట దోమల బెడద మరోపక్క కోతులు కుక్కల బెడదతో గ్రామ ప్రజలు బేజారెత్తుతున్నారు. ముఖ్యంగా ట్యాంక్ బజార్ సిసి రోడ్డు పాడైపోయి డ్రైన్ సౌకర్యం లేక మురుగు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. పంజా సెంటర్‌లో డ్రైన్ పారుదల లేక దుర్గంధం వెదజల్లుతోంది. ఈ గ్రామంలో డ్రైన్‌ల సౌకర్యం లేక పూడికతీత పనులు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. ఈ గ్రామంలో డ్రైన్‌ల నిర్మాణం ట్యాంక్ బజార్‌లో పాడైన సిసి రోడ్డు స్థానంలో కొత్త రోడ్డు నిర్మాణం చేయాలని పంజా సెంటర్‌లో డ్రైన్‌లో పూడికతీత లేక దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలు ఆరోపించారు. ఇకనైనా ఈ గ్రామాల్లో దోమలు, కోతులు, కుక్కల నివారణకు చర్యలు తీసుకొని ఆదుకోవాలని ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు మహిళలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మహిళలు విభిన్న రంగాలలో రాణించాలి

**భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 8, ప్రభాతవార్త:** సమాజంలోని విభిన్న రంగాలలో మహిళలు రాణించాలని భట్టి ప్రోలు హెరిటేజ్ డైరీ యూనిట్ ఇన్‌ఛార్జి జె.నాగేశ్వరరావు అన్నారు.మండలంలోని రాచూరులో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను దీవి నాగసుజాత ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పాడి పరిశ్రమ లాభాలలో ఉందని చెప్పారు.పాడి పరిశ్రమ అభివృద్ధికి మహిళలు ప్రధాన భూమికను పోషిస్తున్నారని ఆయన తెలిపారు.పాల ఉత్పత్తులు పెరుగుతున్నాయన్నారు.హెరిటేజ్ డైరీ అధినేత నారా భువనేశ్వరి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రగతిని సాధిస్తున్నాయని చెప్పారు.పాడి పరిశ్రమను నిర్వహిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్న దబ్బకూటి తులసి(సింకపాలెం),మన్యం అరుణ(బొద్దులూరుపాడు),తోడేటి అరుణ(అన్నవం పులంక),షేక్ పర్వీన్(చినమట్లపూడి)లను శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దీవి శ్రీనివాసహరి,పాడి రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బండ్లమూడి వారి నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల మార్చి 8, ప్రభాతవార్త: కంచికచర్ల మండల కేంద్రంలోని గొట్టుముక్కల గ్రామంలో ఆదివారం నాడు బండ్లమూడి వెంకటరావు మనమరాలి నూతన వస్త్ర బహుకరణ వేడుకకు మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనాయణ బాబు, సర్పంచ్ మరియు కూటమి నేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి చింత నిహారికను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# మహిళా ఆర్థిక సాధికారతతోనే నవ సమాజ నిర్మాణం

**బాపట్ల, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. మహిళా సాధికారత అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, అది ప్రతి ఇంటి అభివృద్ధికి మూలస్తంభమని ఆయన ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం






బాపట్ల మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ గారితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ సేవలో మదర్ థెరిసా, ధైర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి, అచంచల కృషిలో కల్పనా చావ్లా మనందరికీ ఆదర్శమన్నారు.నేడు భారత రాష్ట్రపతి గౌరవనీయ శ్రీమతి ద్రౌపది ముర్ము సామాన్య నేపథ్యం నుండి వచ్చి దేశ అత్యున్నత పీఠాన్ని అధిరోహించడం భారత నారి శక్తికి, ప్రజాస్వామ్య గొప్పతనానికి నిలువెత్తు నిదర్శనం“ అని కొనియాడారు. మహిళలు కేవలం గృహిణులుగా మాత్రమే పరిమితం కాకుండా పాలకులుగా, శాస్త్రవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అమ్మ ఒడినుంచి “ఆసరా“ వరకు ప్రతి పథకం మహిళల ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకుని రూపొందించినవేనన్నారు. ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఖిమహిళా పక్షపాతఖి ప్రభుత్వమని, ప్రతి ఇంట్లో ఆడబిడ్డ ఆనందంగా ఉన్నప్పుడే రాష్ట్రం బాగుంటుందన్నారు. మెప్మా వంటి సంస్థల ద్వారా శిక్షణ పొంది స్వయం ఉపాధిలో మహిళలు అద్భుతాలు సృష్టించాల న్నారు. బాపట్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి, భద్రతకు తాము ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు, స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా ఎస్పీ ఉమమహేశ్వర్, ఆర్డీఓ పి. గ్లోరియా, డి.యం. హెచ్.ఓ. డాక్టర్ ఎస్. విజయమ్మ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు వేలాది మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మహిళలను గౌరవిద్దాం,వారి హక్కులను కాపాడుదాం

**కర్లపాలెం. మార్చి 8. ప్రభాతవార్త:** ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆఫీసు యందు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు మాట్లాడుతూ మహిళలు గౌరవించిన దేశాలే అభివృద్ధి చెందాయని మహిళా సాధికారతకు అందరు కృషి చేయాలని లింగ పక్షపాతాన్ని విడిచి సమానత్వానికి కృషి చేయాలని ఆయన అన్నారు .ఈ సందర్భంగా పరమానంద కుమార్ మాట్లాడుతూ సమానత్వం సాధికారత సాధనకు అందరూ బాధ్యత అన్నారు. అనంతరం వృద్ధులైన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మండలంలో ఉన్న మహిళలు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటుగా వైస్ చైర్మన్ మందపాటి పరమానంద కుమార్, సభ్యులు కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులు విద్యాభివృద్ధి సాధించాలి

**రేపల్లె, మార్చి 8, ప్రభాతవార్త:** సమాజంలో గిరిజనులు విద్యాభివృద్ధి సాధించాలని సురక్ష వైద్యశాల డాక్టర్ వి.యామిని ప్రియాంక అన్నారు.పట్టణంలోని 7వ వార్డు గిరిజన యానాది కాలనీలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.భారతదేశ తొలి టీచర్లు సావిత్రిబాయి పూలే,షేక్ ఫాతిమా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ యామినిప్రయాంక మాట్లాడుతూ గిరిజన మహిళల జీవితాలలో ఆర్థిక ప్రగతి సాధ్యపడాలంటే విద్యావంతులు కావాలన్నారు.మహిళలు ఆత్మగౌరవంతో ముందుకు సాగాలన్నారు.పేద గిరిజన మహిళలకు వైద్య సహాయం చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.ప్రవల్లిక సపోర్టజ్ డైరెక్టర్ కంచర్ల ప్రవల్లిక మాట్లాడుతూ యానాది కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని చెప్పారు.మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ యామినిప్రియాంక,డైరెక్టర్ ప్రవల్లికలను గిరిజన మహిళలు శాలువాలు బహుకరించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయవాదులు దోవా రమేష్ రాంజీ,దారం సాంబశివరావు,డాక్టర్లు కె.రవికుమార్, కె.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు తక్కువ ఫీజుతో వైద్యం అందించాలి

**నిజాంపట్నం, మార్చి 8, ప్రభాతవార్త:** ప్రైవేటు వైద్యశాలలు పేదలకు తక్కువ ఫీజుతో వైద్యసేవలు అందించాలని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో దివి హాస్పటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యశాలలు నిజాంపట్నం వంటి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశాలలు ఏర్పాటు అభినందనీయమన్నారు. గ్రామాల్లోని ప్రజలు పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటారని వారికి అతి తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందించాలని సూచించారు. వ్యాపార దృక్పదంతో కాకుండా సేవా దృక్పదంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రావు, మోపిదేవి హరనాథ్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## 50 మంది మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

బాపట్ల . మార్చి 8: ప్రభాతవార్త:మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బాపట్ల మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) నిరంజన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో రాష్ట్ర ఉపాధ్యాయ




సంఘం (ఎస్‌టీయూ) బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం మహిళా కన్వీనర్ షేక్ ఆదంబీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మహిళలకు సంపూర్ణ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించినప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకత లభిస్తుందని నిరంజన్ అభిప్రాయపడ్డారు. గృహిణిగా మహిళ కుటుంబానికి దిక్సూచి వంటివారని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన సుమారు 50 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.సమాజంలో ఆడపిల్లలను గౌరవించే సంస్కృతి పెరగాలని, మగపిల్లల్లో తల్లులు చిన్నప్పటి నుంచే నైతిక విలువలు పెంపొందించాలని సూచించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని యాతం సౌజన్య మాట్లాడుతూ.. మహిళలు ప్రతి రంగంలోనూ ప్రతిభ చాటేలా ప్రభుత్వాలు మరిన్ని అవకాశాలు కల్పించాలన్నారు. మహిళా సాధికారతే లక్ష్యం:ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల ప్రగతితోనే సమాజం బాగుపడుతుందని చెప్పారు. మరో అతిథి పి. సుభాషిని, బత్తుల నీలిమ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. అమరనాథ్ మాట్లాడుతూ మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపట్టినప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు వంకా ప్రభాకరరావు మాట్లాడుతూ కుటుంబాన్ని సమర్థంగా నడిపే మహిళ, సమాజాన్ని కూడా అద్భుతంగా నడిపించగలదని పేర్కొన్నారు.సమస్యల పరిష్కారానికి కృషి:ఎస్‌టీయూ ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల సర్వీసు సంబంధిత సమస్యల పరిష్కారానికి తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పి.వి. నాగరాజు, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ నూర్ బాషా సుభాని, జిల్లా గౌరవ అధ్యక్షులు చందా నరసింహారావు, రాష్ట్ర కౌన్సిలర్ డి.వి. సుబ్బారావు, ఎస్‌టీయూ నాయకులు శివాంజనేయులు, ముక్తేశ్వరరావు, బత్తుల నాగరాజు, ఏసురత్నం, గూడంకాయ్య, శివయ్య, శ్రీనివాసరావు, ఏవీ నారాయణ, ప్రభాకర్, ఓ. శ్రీనివాసరావు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

**రేపల్లె, మార్చి 8, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణం,మండల ప్రాంతాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి.కేకలు కట్ చేసుకుని, ప్రతిభావంతులైన మహిళలు,ఉద్యోగులను







సన్మానించుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు తెదేపా నేత అనగాని శివప్రసాద్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రేపల్లె మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి,తెదేపా పట్టణ అధ్యక్షురాలు కె.హారిక,ప్రధాన కార్యదర్శి తుమ్మల వీణ,నాగలీల తదితరులు పాల్గొన్నారు. ఐద్వా,సిఐటియు,డివైఎఫ్ఐ,ఎన్ఎఫ్ఐల ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో క్రీడా పోటీలలోని విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్,నాయకులు భవానీ ,ఝాన్సీ, సుదీప్తి,లక్ష్మణరావు,హేమనాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా వంతులైన ఎంబిఎ, ఎంబిబిఎస్, ఇంజనీరింగ్ విద్యార్థులు దిలీప్, లక్ష్మీలావణ్య,సోనాలిలకు హాస్టల్ ఖర్చుల నిమిత్తం రూ.30 వేల సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పావని,మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.మంగ, ఉరిమి మాధవి, టి.ఝాన్సీ లక్ష్మి ,కె. సత్యవతి,టి.ఉషారాణి,కె.మల్లేశ్వరి, సిహెచ్.ఇందుమతి,గౌరవాధ్యక్షురాలు పి.గౌరీరా మకుమారి తదితరులు పాల్గొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన వేడుకలలో డిఎల్‌పివో పద్మావతిని ఘనంగా సిడిపివో సుచిత్ర సత్కరించారు.కార్యక్రమంలో ఎంపిడివో రవిబాబు,డిప్యూటీ ఎంపిడివో ప్రసాదరావు, సూపర్‌వైజర్లు ఎస్.సునీత,టి.రాధిక,నాగలక్ష్మి, మణిశంకర్,అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహనకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ,వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వీసం నాగలక్ష్మి,ఎస్టీసెల్ సహాయ కార్యదర్శి ఎస్.పద్మావతి, చందోలు నాగలక్ష్మికుమారి, బి.ఉమారాణి,అనంతలక్ష్మి,ఆషా,అమూల్య,కవిత, వసుంధర,న్యాయవాది కొత్తపల్లి శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.రేపల్లె పురపాలక సంఘంలో ప్రజారోగ్య శాఖ మహిళా సిబ్బంది కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు.బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు,రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్,మున్సిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**బాపట్ల. మార్చి 8, ప్రభాతవార్త:** “మహిళ లేనిదే సృష్టి లేదు.. సమాజంలో మహిళల భద్రత, సాధికారత కల్పనే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోంది“ అని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అన్నారు.ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎమ్మెల్సీ పోతుల సునీతతో కలిసి ఎస్పీ హాజరయ్యారు.ఆకట్టుకున్న శక్తి స్టాల్:పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి స్టాల్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. మహిళల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం, 24 గంటలు అందుబాటులో ఉండే శక్తి వాట్సాప్ నంబర్, జిల్లాలోని 5 శక్తి బృందాల పనితీరును అధికారులు ప్రజలకు వివరించారు.అంకెల్లో భద్రత.. శిక్షల్లో కఠినత్వం:ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో భద్రతా వ్యవస్థను వివరించారు:జిల్లాలో ఇప్పటివరకు 25,507 మంది శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని ఆయన తెలిపారు.1,078 శీవీశీ కాల్స్‌కు శక్తి బృందాలు తక్షణమే స్పందించి బాధితులను ఆదుకున్నాయన్నారు.మహిళా సంబంధిత నేరాల్లో కఠినంగా వ్యవహరిస్తూ, ఇప్పటివరకు 13 కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేశామన్నారు. ఇందులో ముగ్గురికి జీవిత ఖైదు, మిగిలిన వారికి 20, 10 ఏళ్ల కఠిన కారాగార శిక్షలు పడ్డాయన్నారు.ప్రతిభకు పట్టాభిషేకం:మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. మహిళలకు ఏ సమస్య ఉన్నా భయం వీడి 181 నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.




# పురుషులతో సమానం మహిళలు

**నిజాంపట్నం, మార్చి 8, ప్రభాతవార్త:** పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో మహిళలు రాణిస్తున్నారని వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు యేమినేని రాంబాబు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ముత్తుపల్లిలో మహిళాదినోత్సవాన్ని వైకాపా



నియోజకవర్గ సమన్వయకర్త పీటా మోహనకృష్ణ ఆధ్వర్యంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పరిశ శ్రీలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి పురుషులు అనేక రకాలుగా కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కొత్తపాలెంకు చెందిన కొల్లాటి నిర్మలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విసం నాగలక్ష్మి, బెజవాడ జోసెఫ్, శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, అబుసలేం, వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

# ఐఆర్ఇఎఫ్ విద్యార్థినులకు అవార్డులు

**రేపల్లె, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రేపల్లెలోని ఐఆర్ఇఎఫ్ విద్యా సంస్థలకు చెందిన బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినులు జి.మనీషా,వి.లిఖితలు చిత్ర లేఖనం పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన నేపథ్యంలో ఆదివారం బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్,ఎస్పీ ఉమామహేశ్వర్‌ల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా విజేతలను ఐఆర్ఇఎఫ్ సంస్థ అధినేత రెబ్బా ఇమ్మానియేల్ అభినందించారు.



# వైభవంగా రుణముత్తేశ్వరస్వామి ప్రతిష్ట మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని జనార్ధనపురంలో వేంచేసియున్న అరుణాంబిక సమేత రుణముత్తేశ్వర నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. నాలుగు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం బలిపీఠం, ధ్వజస్తంభం, శంకర



కలిశం, ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిపారు. దంపతులు గోపూజ, యజ్ఞ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆలయ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త యాకోబును పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, శివనాగు, గురజాల పట్టణ మున్సిపల్ చైర్మన్ బడేజాని, ఆలయ కమిటి సభ్యులు బొడ్డపాటి బాలరెడ్డి, రాజశేఖర్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**పెదకూరపాడు,మార్చి 8 ప్రభాతవార్త :** 75 తాళ్లూరు గ్రామంలో ఆదివారం మహిళా దినోత్సవం వేడుకలు టీటీడీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని ఉత్తమ సేవలందించిన పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళలను గౌరవించడం మన దేశ సంప్రదాయమని ఆయన అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ను సత్కరించారు. వెలుగు కార్యాలయం ఏపిఎం జయరావు మాట్లాడుతూ ప్రతి రంగంలో స్త్రీలు ముందంజలో ఉండి రాణిస్తున్నా రంటే వారికి ప్రభుత్వం



ఇస్తున్న ప్రత్యేక మహిళా రిజర్వేషన్ తోపాటు మనం భారతీయులుగా స్త్రీలకు మనం ఇస్తున్న గౌరవం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, మండల టిడిపి అధ్యక్షులు బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు అత్తిమల రమేష్, గంగినేని లీలావతి, కల్పన, కృష్ణకుమారి, యానిమేటర్లు, సీసీలు, టిడిపి మహిళ నాయకురాలు కూటమినేతలు మహిళలు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డును అందుకున్న విజయ్ బెన్ని బాబు

**పెదకూరపాడు,మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మదర్ థెరిసా జాతీయ సర్వీస్ అవార్డును జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు అందుకున్నారు. జిల్లా కేంద్రమైన మార్కాపురంలోని గోళ్ళ సత్యనారాయణ కళ్యాణ మండపంలో గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



ఆదివారం జరిగిన 116వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన హైదరాబాద్ సిఎస్సి కోర్టు సీనియర్ సూపర్నెంట్ పి వి పి అంజినికుమారి పాల్గొని విజయ్ బెన్నిబాబును దుశాలువాతో సత్కరించి జ్ఞాపికను, ప్రశంసాపత్రాన్ని అందించారు.మూడు దశాబ్దాలకు పైగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచిన జన చైతన్య సమితి నిర్వాహకులను సత్కరించుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అవార్డు పంపిణీ నిర్వాహకులు గొట్టిముక్కల చెన్నకేశవులు అన్నారు.ఈకార్యక్రమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి బిఎస్ నారాయణరెడ్డి,ఎస్ ఆర్ కళ్యాణ మండపం మూవీ ఫ్రేమ్ జి గోవిందు,మున్నంగి నాగిరెడ్డి,ఎ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**అచ్చంపేట మార్చి 8 (ప్రభాతవార్త):** మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 204 డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సూర్య కోటిలింగం ధర్మపత్ని చంద్రావతి, క్యాబినెట్ సెక్రటరీ నాగేశ్వరావు, క్యాబినెట్ ట్రెజరర్ సోము సాయి ప్రసాద్ ధర్మపత్ని, మహిళా దినోత్సవ చైర్‌పర్సన్ కొత్త మాస్ సుజాత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్



ఐఏఎస్ కృతిక శుక్లాను జిల్లా స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ తరఫున ఘనంగా సత్కరించారు.అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ సిటిజన్ కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ సొసైటీ చైర్మన్ రాంబాబును జిల్లా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, మహిళలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు సాధించిన భావన విద్యార్థులు

**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** స్థానిక భావన డిగ్రీ (విక్రమ్ కాలేజి) కాలేజీలో ఆదివారం ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పి. వేణుగోపాల్ తెలిపారు. ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీలైన ఫాక్స్ కాన్, బి బి ఎస్ నెక్స్ జెన్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్లేస్ మెంట్ డ్రైవ్ లో 76 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. హాజరైన విద్యార్థులకుటి రాత పరీక్షలు, గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారిలో 44 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డైరెక్టర్లు సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనేడి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ వేణుగోపాల్, ఉద్యోగ కల్పనాధికారి డి. శివ గణేష్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఆయా సంస్థల హెచ్ఆర్స్ సునీల్ రావు, మహేష్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పుష్పలత పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మహిళా పక్షపాతి

## తెదేపా యువనేత ఆదిత్య

**నరసరావుపేట, మార్చి 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళా పక్షపాతియని, మహిళా సాధికారత కోసం ఎన్టీఆర్ హయాం నుంచి పార్టీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని టీడీపీ యువనేత డాక్టర్



చదలవాడ ఆదిత్య బాబు తెలిపారు. నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తనయుడు, యువనేత డాక్టర్ చదలవాడ ఆదిత్య బాబు ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ మహిళలు సృష్టికి మూలమని, వారు సాక్షాత్తు శక్తి స్వరూపిణులని పేర్కొన్నారు. ఒక కుటుంబం అభివృద్ధి చెందాలన్నా, ఒక సమాజం ప్రగతి సాధించాలన్నా అది మహిళల వల్లే సాధ్యమవుతుందని తెలిపారు. అమ్మగా, భార్యగా, సోదరిగా ప్రతి రూపంలోనూ మహిళలు చూపే అనురాగం, వారు చేసే త్యాగం వెలకట్టలేనివని అన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తూ తమ సత్తా చాటుతుండటం గర్వకారణమని మహిళా లోకాన్ని అభినందించారు. ఈ వేడుకల్లో భాగంగా డాక్టర్ ఆదిత్య, విశిష్ట అతిథులు విచ్చేసిన డాక్టర్ గౌతమి, డాక్టర్ భారతి, టీడీపీ మహిళా నాయకురాల్లు, కార్యకర్తలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ వీర మహిళలు, మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

**సత్తెనపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు విద్యావంతులైతే కుటుంబానికి మార్గదర్శిగా ఉంటారని విశ్రాంత గ్రంథాలయ అధికారి కే వాణి అన్నారు. ఆదివారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలోని వైయస్సార్ శాఖ గ్రంథాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గృహిణులు ఖాళీ సమయాల్లో స్ఫూర్తివంతమైన మహిళలు, విజేతల కథనాలు, పుస్తకాలు చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి పద్మజ, కే శివలక్ష్మి ఘనంగా సత్కరించి, సన్మానించారు. సిబ్బంది రమేష్, రజని తదితరులు ఉన్నారు.



# చిత్రలేఖనం పోటీల్లో తెనాలి విధ్యార్థిని ప్రతిభ

**తెనాలి మున్సిపాలిటీ మార్చి8(ప్రభాతవార్త):** ప్రపంచ మహిళాదినోత్సవం సందర్భంగా,ఆదివారం గుంటూరు లోని శ్రీగురవయ్య డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో ఆర్పి మిత్ర బృందం వారిచే,నిర్వహించబడిన చిత్రలేఖనం పోటీల్లో,తెనాలి పట్టణం మారీస్ పేటలో గల నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ పాఠశాల విద్యార్థిని షేక్ జాస్మిన్ ద్వితీయ స్థానం సాధించింది.ఈ సందర్భంగా ఆర్పి మిత్రబృందం మహిళా మూర్తుల చేతుల మీదుగా అవార్డును స్వీకరించింది.ఈ



పోటీలను కోఆర్డినేటర్ పి.మధుసూదన్ రావు పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా బహుమతి సాధించిన విద్యార్థిని జాస్మిన్ ను, ఉప్పుటూరి రవికుమార్, మాజేటి వరప్రకాష్, చిత్రకళోపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్,పలువురు అభినందించారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవం

**తెనాలి టౌన్ మార్చి8(ప్రభాతవార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం వారి ఆధ్వర్యంలో ఆదివారం,ఆర్టీసీ బస్టాండ్ అవుట్ గేట్ఎదురుగా గల ఈ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో వివిధ రంగాలలో నిర్దాష్టమైన మహిళలను ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పురస్కారాలు ఇవ్వడం జరిగింది.రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మహిళా కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి, అతిథిగా రోటరీ 3150



అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గొని మహిళల ఔన్నత్యాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం,రోటరీ సభ్యులు కన్నిగంటి మురళీకృష్ణ,డాక్టర్ జీవనలత, కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ ఈదర శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ ఎలా గుమ్మడి ప్రసాద్, మల్లాది అర్జున్, వెంపటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కొత్త రఘురామయ్య జీవితం ఆదర్శనీయం

## సంస్మరణ సభలో ఎమెల్సీ ఆలపాటి

**తెనాలి మున్సిపాలిటీ మార్చి8(ప్రభాతవార్త):** మాజీ కేంద్రమంత్రి,మాజీ తెనాలి గుంటూరు పార్లమెంట్ సభ్యులు,దివంగత కొత్త రఘురామయ్య జీవితం ఆదర్శప్రాయం అని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం కొత్త రఘురామయ్య సంస్కరణ దినోత్సవం సందర్భంగా, పట్టణంలోని గౌతమ్ గ్రాండ్ హోటల్ లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ, తెనాలికి సమీపంలోని సంఘం జాగర్లమూడి గ్రామంలో 1912 ఆగస్టు 6వ తేదీన జన్మించిన కొత్త రఘురామయ్య 1979 జూన్ 6వ తేదీన పరమపదించారని నేటికీ 47 సంవత్సరాలు అయినా,ప్రజల మనసులో



చిరస్థాయిగా నిలిచారని ఆలపాటి పేర్కొన్నారు.లోక్ సభ లో తెనాలి,గుంటూరు నుండి 27 సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా వివిధ శాఖలకు మంత్రిగా వ్యవహరించిన ఘనత ఆయనదని, ముఖ్యంగా రక్షణ రంగం పెట్రోలియం రసాయనాలు పర్యాటకం మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా తనదైన ముద్ర వేశారని ఆలపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం అలాగే కొత్త రఘురామయ్య మేనకోడలు ఎన్నారై పరుచూరి సీతారామాంజనేయులు మీనాక్షి దంపతులు,సంఘం డియిరీ డైరెక్టర్ వాసిరెడ్డి హనుమంతరావు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఛాయా రవీంద్ర, సంఘం జాగర్లమూడి సర్పంచ్ పాలడుగు జయలక్ష్మి,రిటైర్డ్ లెక్చరర్ కొత్త చిన్న భుజంగరావు,హైకోర్టు న్యాయవాది వాసిరెడ్డి ప్రభు నాథ్,నన్నపనేని బసవపునయ్య,సిపిఎం పార్టీ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి,పలువురు పాల్గొన్నారు.

# ఏపీ పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం

## జిల్లా అధ్యక్షుడిగా జొన్నాదుల బాలకృష్ణ

**మంగళగిరి, మార్చి 8, ప్రభాతవార్త :** అఖిల భారత పద్మశాలి సంఘం గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా మంగళగిరి పట్టణానికి చెందిన జొన్నాదుల బాలకృష్ణ నియమితులయ్యారు. రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జీవి నాగేశ్వరరావు చేతుల మీదగా బాలకృష్ణ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు, యువత, అభిమానులు బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం పాత మంగళగిరిలోని సీతారామ కోవెలలో బాలకృష్ణ కుటుంబ సభ్యులు, సంఘ నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి సంఘం నాయకులు, టిడిపి నాయకులు, అభిమానులు బాలకృష్ణకు పూలమాలలు వేసి ఘనంగా అభినందించారు.అనంతరం సీతారామ కోవెల వద్ద నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన అభిమానులు మిద్ద సెంటర్, వడ్లపూడి సెంటర్ మీదుగా బాణాసంచా పేలుళ్ల మధ్య ఉత్సాహంగా విజయవాడకు చేరుకున్నారు. విజయవాడలోని ఎమ్మెస్ భవనంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జీవి నాగేశ్వరరావు బాలకృష్ణకు నియామక పత్రాన్ని అందజేశారు. జొన్నాదుల బాలకృష్ణను గుంటూరు జిల్లా యువజన అధ్యక్షుడిగా నియమించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువ





నాయకత్వం ద్వారా పద్మశాలి యువతను సంఘటితం చేసి సమాజ అభివృద్ధికి మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పద్మశాలి యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యువ నాయకులు ముందుకు రావడం శుభ సూచికమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బాలకృష్ణ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో పద్మశాలి యువతను సంఘటితం చేసి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. యువతలో చైతన్యం పెంపొందించి సంఘ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. పద్మశాలి సమాజానికి సేవ చేయడం తనకు లభించిన గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, కందుల నాగార్జున, కాండ్రు బాలకృష్ణ, మాధవ్ గౌడ్, గోసాల రాఘవ, లక్ష్మణ్, రాఘవులు తదితర పద్మశాలి సంఘం నాయకులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెదనందిపాడు వాకర్స్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారాలు

**పెదనందిపాడు మార్చి 8 (ప్రభాతవార్త)** ఇటీవల పెదనందిపాడు లో వాకర్స్ హెల్త్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యం లో ప్రముఖ పారిశ్రామికవేత్త దాత దాసరి శేషగిరిరావు సహకారంతో నిర్వహించిన 5కే రన్ విజయవంతమైన సందర్భంగా ఆదివారం పెదనందిపాడు హెల్త్ ఆర్గనైజేషన్ వారు సూరే రామ సుబ్బారావు. ముద్దన రాఘవయ్య. అరవపల్లి రామసుబ్బారావుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దాసరి శేషగిరిరావు కుసుమాంబ దంపతులతో పాటు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మధ్యప్రదేశ్ జబల్పూర్‌లో ఇటీవల నిర్వహించిన ఆల్



ఇండియా అథ్లెటిక్ పోటీలలో మూడు కిలోమీటర్లు వాకింగ్. రన్నింగ్ పోటీల్లో ఆలిండియా ప్రథమ ద్వితీయ స్థాయిలో గోల్డ్ మెడల్ తోపాటు ఐదు రకాల అవార్డులు సాధించి పెదనందిపాడు ప్రాంతానికి పేరు తెచ్చిన ప్రముఖ మహిళ ఎన్ నాగ రమణేశ్వరి. లను పూలమాలలు పట్టు శాలువలతో అసోసియన్ సభ్యులు పోటీపడి అత్యంత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి మహిళా సభ్యులు. విజయలక్ష్మి. లక్ష్మీ రామ సుధా. నాగలక్ష్మి. నాగమణి.దాసరి సత్యనారాయణ. డి లక్ష్మీ శివరాం ప్రసాదు. వి విద్య సాగర్ గుప్తా. అద్దేపల్లి రాఘవయ్య. పర్వతనేని వెంకట రత్తయ్య. సకల వీరేంద్ర గుప్తా. దాసరి కృష్ణ. రావిపూడి అర్జున్ రావు. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పొన్నూరు, మార్చి 8,ప్రభాతవార్త: నాయకత్వం అనేది కేవలం పదవులు పొందడం మాత్రమే కాకుండా బాధ్యత, విలువలు, నిర్ణయ సామర్థ్యం, ఇతరులను ప్రేరేపించే శక్తి కలిగి ఉండడమని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రోగ్రామ్ డైరెక్టర రిచా వర్మ వివరించారు. చేబ్రోలు మండలం,




వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించిన రిచా వర్మ మాట్లాడుతూ విద్యాసంస్థలు యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినులు తమ సామర్థ్యాలను గుర్తించి ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. సమాజంలో మహిళలు ఎన్నో ప్రతిభలు, సామర్థ్యాలు కలిగి ఉన్నప్పటికీ నాయకత్వ స్థానాల్లో వారి ప్రాతినిధ్యం ఇంకా తక్కువగా ఉందని చెప్పారు. సామాజిక ఆంక్షలు, పాత పద్ధతి ఆలోచనలు, అవకాశాల లోపం వంటి అనేక అడ్డంకులు మహిళలు ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని అధిగమిస్తూ నేటి మహిళలు వివిధ రంగాలలో అగ్రస్థానాలను చేరుకొంటున్నారని తెలిపారు. విద్య, ఆత్మవిశ్వాసం, పట్టుదల మహిళలను నాయకత్వ స్థానాలకు తీసుకెళ్ళే ప్రధాన శక్తులని ఆమె పేర్కొన్నారు. మరో అతిథి తెనాలి హెల్త్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ జ్యోత్స్న వినుకొండ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలు విద్య,వ్యాపారం, సాంకేతిక రంగం, పరిపాలన వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. యువతులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధేశించుకొని కష్టపడి పని చేస్తే ఏ అడ్డంకినైనా అధిగమించగలరని అన్నారు. గౌరవ అతిథి సోషల్ ఎన్విరాన్‌మెంటల్ యాక్టివిస్ట్ కొర్రపాటి వాణిశ్రీ మాట్లాడుతూ మహిళల జీవితంలో పంచుకోవడం, సహనం, రాజీపడడం, పరిస్థితులకు అనుగుణంగా మెలగడం వంటి విలువలు ఎంతో ముఖ్యమన్నారు.కుటుంబంలో, సమాజంలో సమతుల్యతను నిలబెట్టడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు. మహిళా సాధికారత సమాజాభివృద్ధికి బలమైన పునాది అని చెప్పారు. ధైర్యం, ఆత్మవిశ్వాసం, కృషి, నైతిక విలువలతో ముందుకు సాగితే మహిళలు నాయత్వంలో మరింత విజయాలను సాధించగలరని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డీవో జాయింట్ డైరెక్టర్, సైంటిస్ట్ ఎఫ్ అనిత పూరి మోహింద్ర, పద్మశ్రీ, నారి శక్తి అవార్డీ, ప్రజ్వల ఫౌండర్ డాక్టర్ సునీత క్రిష్ణన్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వీసి కేవీ క్రిష్ణకిషోర్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పు అసెంబ్లీ పరిశీలకురాలుగా డాక్టర్ రూత్‌రాణి

**పొన్నూరు, మార్చి 8 ,ప్రభాతవార్త:** స్వర్ణపురి పట్టణానికి చెందిన మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణిని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకురాలుగా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. రూత్‌రాణి మునిసిపల్ ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన అనుభవం, ఆ తర్వాత వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయడం, అన్నిటికంటే మించి పార్టీ ఆదేశాలను, కార్యక్రమాలను తు.చ తప్పకుండా నిర్వహించడం వల్ల పార్టీ అధిష్ఠానం రూత్‌రాణి సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకు నేందుకు ఈ నిర్ణయం తీసుకొందని పలువురు నాయకులు చెప్తున్నారు. నూతనంగా నియామకమైన డాక్టర్ రూత్‌రాణి మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నిర్ణయమే తనకు శిరోధార్యమని, పార్టీ తనపై



ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన పదవికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రూత్‌రాణిని పార్టీ అధిష్ఠానం గుంటూరు తూర్పు పరిశీలకురాలుగా నియమించడం పట్ల నాయకులు కార్యకర్తలు, అభిమానులు రూత్‌రాణి ఇంటికి వెళ్ళి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన శివనాగరాజు, షేక్ సఫాయితుల్లా, సిహెచ్ మురళీకృష్ణ, డక్కుమళ్ళ రవి, ముక్కాల విజయబాబు, మండ్రు అనిత, మరియరాణి, కాలింత రమేష్, షేక్ మౌలాలి, షేక్ నాజర్ తదితరులున్నారు.

# భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి

## -శాసనసభ విప్ కాల్వ శ్రీనివాసులు దంపతులు

**పొన్నూరు, మార్చి 8,ప్రభాతవార్త:** రాయదుర్గం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ శాసనసభ విప్ కాల్వ శ్రీనివాసులు పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి వారి దేవాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకస్వాములు, అధికారులు, సిబ్బంది కాల్వ శ్రీనివాసులు దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల్లో మౌళిక వసతుల కల్పనకు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు



శ్రీకారం చుట్టిందన్నారు. అన్ని దేవాలయాల్లో ఆయా అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు సమన్వయంతో దేవాలయ అభివృద్ధితో పాటు, భక్తులకు కలి ్పంచాల్సిన అంశాలపై కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ గుప్త, ఇంచార్జి కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు కాల్వ దంపతులకు స్వామివారి ప్రసాదాలను, స్వామివారి ప్రతిమను అందజేశారు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎనలేనిది

## జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు

పొన్నూరు, మార్చి 8,ప్రభాతవార్త: సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎనలేనిదని జీడీసిఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు



అన్నారు.టిడిపి కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కుటుంబాన్ని సక్రమంగా నడిపిస్తూ, సమాజానికి మంచి విలువలు అందించే శక్తి మహిళలదేనన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య,ఉపాధి, వ్యాపారం, రాజకీయాల్లో ముందంజలో ఉన్నారన్నారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఘనత టిడిపిది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిదేనన్నారు. మంత్రి లోకేష్ కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి గౌరవాన్ని ఇనుమడింపచేస్తు న్నారన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులను అభినందిస్తూ విజేతలకు రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.11వేలు అందజేసి మహిళల పట్ల ఉన్న ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, శనక్కాయల అరుణ, ఏపి ఇండస్ట్రియల్ కార్పోరేషన్ ఛైర్మన్ ప్రభాకర్, హజ్ కమిటి ఛైర్మన్ హసన్‌బాషా, డిప్యూటీ మేయర్ సజీలా, కార్యదర్శి పోతినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో క్రియాశీలకంగా బేతంచర్ల శ్రీనివాస్

**గుంటూరు కల్చరల్,మార్చి 8,ప్రభాతవార్త :** ప్రముఖ వ్యాపారవేత్త బేతంచర్ల శ్రీనివాస్ నాయుడు జనసేన పార్టీలో తిరిగి క్రియాశీలకపాత్ర పోషించాలని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్ళూరి పేర్కొన్నారు. ఆదివారం రామ్ తాళ్ళూరిని బేతంచెర్ల శ్రీనివాస్ నాయుడు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంబా రామ్ తాళ్ళూరి మాట్లాడుతూ జనసేనపార్టీ పటిష్టతకు గతంలో పనిచేసిన బేతంచర్ల తిరిగి పార్టీలో క్రియాశీలకం కావడం శుభపరిణామన్నారు.జనసేనపార్టీ బలోపేతంలో ఆయన



చురుగ్గా పనిచేసి పార్టీని మరింతగా బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు.అనంతరం పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.

# కిడ్నీ సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు

**గుంటూరు కల్చరల్,మార్చి 8,ప్రభాతవార్త :** మధుమేహం,రక్తపోటు అదుపులో ఉంచుకోవాలని లేకపోతే నరాలు దెబ్బతిని గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాలు దెబ్బతింటాయని డాక్టర్ జొన్నలగడ్డ నిహారిక అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో మూత్రపిండ సమసలపై జరిగిన ఆరోగ్యసభలో డాక్టర్ జొన్నలగడ్డ నిహారిక ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు.సభలో అవగాహన సంస్థ సభ్యులు మూత్రపిండ సమస్యలు లేవనెత్తిన సందేహాలను డాక్టర్ నివృత్తిచేశారు.ఆరోగ్యసభానంతరం డాక్టర్ నిహారికను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.

